ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ముగిసిన నామినేషన్ల ఘట్టం

చీరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, ఇన్‌సెట్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న ఎంఎం. కొండయ్య

- అసెంబ్లీకి 354 నామినేషన్లు
- నేడు పరిశీలన
- ఉపసంహరణకు

29 వరకూ గడువు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

నామినేషన్ల ఘట్టం ముగిసింది. ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ నామినేషన్లు వేశారు.స్వతంత్ర అభ్యర్థులూ పలువురు నామినేషన్ వేశారు. జిల్లాలోని 8 అసెంబ్లీస్థానాలకు 354 నామినేషన్లు దాఖలయ్యాయి. పార్లమెంట్ స్థానానికి కూడా ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి.శుక్రవారం నామినేషన్లను పరిశీలిస్తారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ముందు జాగత్తగా రెండు సెట్ల నామినేషన్లు వేశారు. వాటిని ఉపసంహరిం చేందుకు ఈనెల 29 వరకూ గడువు ఉంది. బంధువుల పేరుతోనూ నామినేషన్లు వేశారు. వాటిని కూడా ఉపసంహరించుకోనున్నారు. ఏదేమైనా ప్రధానమైన ఓ ఘట్టం ముగిసింది. ఆఖరిరోజైన గురువారం పలువురు భారీ ర్యాలీలతో నామినేషన్లు వేశారు. సంతనూతల పాడు నియోజక వర్గ టిడిపి బిఎన్. విజయకుమార్ నామినేషన్ సందర్భంగా చీమకుర్తిలో భారీ ర్యాలీ నిర్వహించారు. చీరాల నియోజక వర్గ టిడిపి అభ్యర్థి ఎంఎం.కొండయ్య భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నుంచి పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున కదిలారు. మార్కాపురంలోనూ టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పట్టణంలో భారీ ప్రదర్శన చేపట్టారు. నియోజకవర్గం నుంచి పార్టీశ్రేణులు భారీగానే తరలివచ్చారు. అభ్యర్థులకు ప్రధాన కూడళ్ళలో స్వాగత ఏర్పాట్లు చేశారు. క్రేన్ల సాయంతో పూల మాలలు వేశారు.ఆఖరి రోజున టిడిపి అభ్యర్థులే ప్రధానంగా నామినేషన్లలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి రెండు మరియు మూడవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇప్పటికే నామినేషన్లు వేసిన అభ్యర్థులు ప్రచారంలో ముమ్మరంగా ఉన్నారు. పట్టణాలు ,పల్లెల్లో ప్రచారం చేస్తున్నారు. కుటుంబసభ్యులతో సహా ప్రచారంలో ఉన్నారు. గ్రామాల్లో నేతల పర్యటనలతో రాజకీయ సందడి పెరిగింది. సమ్మేళనాల పేరుతో పెద్ద ఎత్తున విందులు ఏర్పాటు చేస్తున్నారు. నామినేషన్ల రోజున వేలాది మందికి అభ్యర్థులు భోజనాలు ఏర్పాటు చేశారు. శిబిరాలు కిటకిటలాడు తున్నాయి. నామినేషన్ల సందర్భంగా డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టారు. మద్యం ఏరులైపారింది. ర్యాలీలకు వచ్చే వాళ్లకు కేసులకొద్దీ మద్యం అందించారు. అమ్మకాలపై నియంత్రణ ఉన్నా భారీగానే అభ్యర్థులకు మద్యం దొరికింది. ఇక ప్రచారం ఊపు అందుకోనుంది.

చీమకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి బిఎన్. విజయకుమార్

నామినేషన్ దాఖలు చేస్తున్న కందుల నారాయణరెడ్డి

నామినేషన్ దాఖలు చేస్తున్న వరికూటి అశోక్‌బాబు

నామినేషన్ దాఖలు చేస్తున్న ఈదా సుధాకర్‌రెడ్డి

నామినేషన్ దాఖలు చేస్తున్న గంటా అంజిబాబు

వృత్తి సాగక.. పూట గడవక..

- దిక్కుతోచని స్థితిలో నేతన్నలు
- అమలు కాని సంక్షేమ పథకాలు
- కునారిల్లుతున్న చేనేత పరిశ్రమ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వృత్తి సాగక..పూట గడవక చేనేతలు అల్లాడి పోతున్నారు. గత్యంతరం లేక అప్పులు చేసి జీవనం సాగిస్తున్నారు. పెరిగిన నూలు, పట్టు ధరలతో చీరలు నేయలేక అవస్థలు పడుతున్నారు. ఓ వైపు చిలుప నూలు, జరీ ధరలు, అద్దకానికి వినియోగించే రంగులు, రసాయనాల ధరలు కూడా పెరిగిపోయాయి. మరో వైపు చిలపనూలుపై 5 శాతం జిఎస్‌టి విధించారు.

చేనేతలను ఆదుకునేందుకోసం గతంతో ప్రభుత్వాలు రాయితీలు ఇచ్చేవి. ఈ రాయితీలు ఐదేళ్లుగా నిలిచిపోయాయి. ఈ క్రమంలో ముడి నూలు, అద్దకానికి వినియోగించే రంగులు, రసాయనాల ధరలు పెరిగిపోయాయి. సహకార చేనేత రంగం నిర్వీర్యమైంది. పవర్‌లూమ్ కారణంగా నెలకొన్న పోటీతో మాస్టర్ వీవర్లు చేనేత వస్త్రోత్పత్తిని తగ్గిస్తున్నారు. నేతన్నలకు మగ్గంపై పని తగ్గిపోయింది.

మగ్గంపై నేతవస్త్రాలు నేస్తున్న నేతన్న

ఉమ్మడి ప్రకాశం జిల్లా లో 28 మండలాల్లో 1.25 లక్షల మంది చేనేత, దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గతంలో 25 వేల చేనేత కటుంబాలు ఉండేవి. ప్రస్తుతం అవి 10 వేలకు పడిపోయాయి. జిల్లాలో మొత్తం 76 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఆ సంఘాల నుంచి చేనేతలకు ఎలాంటి సహకారం అందడం లేదు. బాపట్ల జిల్లాలో 12 వేల చేనేత మగ్గాలు ఉన్నాయి. నేతన్న నేస్తం ద్వారా 8,705 కుటుంబాలకు మాత్రమే సాయం అందింది.

అమలు కాని హామీలు

తాము అధికారంలోకి వస్తే చేనేత రంగాన్ని , నేతన్నలను ఆదుకుంటామని గత ఎన్నికల సమయంలో హామీలు గుప్పించారు. ఆ హామీలు అమలు చేయక పోగా గతంలో ఉన్న పథకాలకు మంగళం పాడారు. గత ఎన్నికల సమయంలో సిఎం జగన్ చేనేత రంగానికి వరాలు కురిపించారు. నేతన్నలు తమ వృత్తిలో నైపుణ్యం పెంచుకు

▶ 2లో

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా

29న ఓటర్ల తుది జాబితా

జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈనెల 29న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఈనెల 29న చిహ్నాలను కేటాయిస్తామని చెప్పారు. 26 నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుందన్నార. పార్లమెంట్, అసెంబ్లీ నియోజవర్గాలకు కలిపి మొత్తంగా 99 మంది అభ్యర్థులు 147 నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలతిపారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం చిహ్నాల కేటాయింపు ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపిన వెంటనే ఓటర్ల తుది జాబితాను ముద్రిస్తామన్నారు. తుది జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు, పోలింగ్ కేంద్రాలకు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బిజెపి నాయకులు కెవి.రామకష్ణ, బిఎస్‌పి నాయకులు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రవి, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు బాలాజీ రెడ్డి, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకుడు షేక్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా శివనాగేశ్వరావు నామినేషన్

ప్రజాశక్తి-కొండపి

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ తోట శివనాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజక వర్గ అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌బాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శివనాగేశ్వరరాము మాట్లాడారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజక వర్గ అభ్యర్థిగా సుధాకర్‌బాబును నియమించడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, కాంగ్రెస్ పార్టీ కొండపి కోఆర్డినేషన్ నాయకుడు బొడ్డు సతీష్, నాయకులు చుండూరి నరసింహరావు, సిపిఐ నియోజకవర్గ నాయకుడు వీరారెడ్డి ,సిపిఎం నాయకులు కెజి.మస్తాన్, సిపిఎం టంగుటూరు మండల నాయకులు మోజెస్, సిపిఐ మండల నాయకులు లక్ష్మి, కొమ్ము రమేష్ , సిపిఎం నాయకులు ముప్పరాజు చిన్నబ్రహ్మయ్య, అంగలకుర్తి బ్రహ్మయ్య, పారాబత్తిన శ్రీను, కొండపి, శింగరాయకొండ, పొన్నలూరు మండలాల అధ్యక్షులు జి.శ్రీనివాసులు, రసూల్, కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివనాగేశ్వరరావు

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-కొండపి

కొండపి గ్రామానికి చెందిన గోనె హరిబాబు, గోనె యశ్వంత్ కట్టావారి పాలెం గ్రామానికి చెందిన బొక్కిసం సుబ్బారావు ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో వారు పార్టీలో చేశారు. ఆదిమూలపు సురేష్ వారికి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆరికట్ల హరినారాయణ, వసంత్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో మంత్రి

వృత్తిసాగక.. పూటగడవక..

(మొదటి పేజీ తరువాయి)

నేందుకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. చేనేతల కోసం మెగా క్లస్టర్లు ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత, స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ కల్పన, నేతన్నలకు హెల్త్‌కార్డులు, ఇంటి వద్ద పనులు చేసుకునేలా వర్క్ షెడ్లు, మగ్గాలకు ఉచిత విద్యుత్, బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. అయితే ఆ హామీలు అమలుకు నోచలేదు. రాష్ట్రప్రభుత్వంతో పాటు కేంద్రం కూడా చేనేత రంగాన్ని విస్మరించింది. దీంతో కుటుంబ జీవనం కష్టమై చేనేతలు ఉపాధి కోసం ఇతర రంగాలవైపు వలస పోతున్నారు.

నిలచిన రాయితీలు

గత ఐదేళ్లుగా చేనేత రంగానికి రాయితీలు లేకుండా పోయాయి. రాష్ట్రప్రభుత్వం నేతన్న నేస్తం పేరుతో మగ్గం ఉన్న చేనేత కార్మిక కుటుంబానికి ఏడాదికి రూ 24 వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటుంది. గత ప్రభుత్వ హయాంలో మిల్లుల వద్ద నూలు కొనుగోలు చేసి సహకార సంఘాలకు 10 శాతం రాయితీ ఇచ్చేవారు. ఇప్పుడు అది లేదు. చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పావలా వడ్డీ పథకం,త్రిఫ్ట్ ఫండ్,వస్త్ర రాయితీ లాంటి పథకాలు ఉండేవి. ప్రస్తుతం అవి లేకపోవడంతో సహకార సంఘాలు నిర్వీర్యం అయ్యాయి.

చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

చేనేత కార్మికుల జీవనోపాధి మెరుగుదల, చేనేత రంగ పరిరక్షణ కోసం చేనేత రిజర్వేషన్ చట్టం 1985 (11 రకాలు)ను అమలు చేయాలని నేతన్నలు కోరుతున్నారు. చేనేత ఉత్పత్తులకు అవసరమైన ముడి కాటన్, సిల్క్, జరీ యారన్లపై 20 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నారు. చేనేతలకు నేరుగా లబ్ధి చేకూర్చే త్రిఫ్ట్ కం సేవింగ్స్ పథకంలో 10 శాతం కేంద్ర ప్రభుత్వ వాటాగా, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా మరియు 10 శాతం లబ్ధిదారుల వాటాగా అమలు చేయాలని కోరుతున్నారు.

చేనేత వస్త్ర ఉత్పత్తులపై 25 శాతం సబ్సిడీ అమలు చేసి చేనేత వస్త్ర ఉత్పత్తులపై మరియు ముడి సరుకులపై జిఎస్‌టిని ఎత్తి వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చేనేత కార్మికులకు రోజువారి పనిని కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూలధనంగా రూ. 1000 కోట్లు కేటాయించాలని వారు కోరుతున్నారు.

CPC u/or21,rule 54(A)Notice
మహారాజశ్రీ పర్చూరుజూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 36/2023
in
OS 44/2021

Between:-
Popuri Sateesh ....DHR
V/s
Pidaparthi Malleswari & others .... JDRS 4th JDR

To,
మచ్చ పద్మావతి W/o వెంకటసుబ్బారెడ్డి
R/o పూనూరు, (Parchur DMC)

పైనెంబరు అమలు దావాలోని IV th JDR అయిన మీకు cpc u/or 21,rule54(A) నోటీసులు ఎన్నిసార్లు పంపినను జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు అమలు దావా ది:01-05-2004 నకు వాయిదా అయి ఉన్నది .కావున పైన ఉదాహరించిన మీరు పై కోర్టు నందు ది:-01-05-2024న ఉదయం గం 10:30 ని. లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందు మూలంగా తెలియపరచడమైనది.

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
DHR తరపు న్యాయవాది పర్చూరు
Cell:- 9440638201

CPC u/or 22 ,Rule 4 Notices
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 12/2022
in
EP 28/2019
in
OS 48/2019

Between:-
లక్కాకుల సాంబశివరావు .... Petitioner/DHR
V/s
అంచల. శ్రీనివాసరావు (died) వగైరాలు
.... Respondents

R3)
అంచల సాయి S/o (లేటు) శ్రీనివాసరావు
R/o స్వర్ణ (Pachur DMC)

పై నెంబరు అమలు దావాలోని JDR మరణించినందున రెస్పాండెంట్స్ 2 to 5 లను impleaad చేయగలందులకు EA 12/2022 పిటిషన్ దాఖలు చేయగా సదరు EA 12/22 పిటీషన్ లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను జారీకానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు EA 12/22 ది:01-05-2024 నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదాహరించిన మీరు పై కోర్టు నందు ది :-01-05-2024 న ఉదయం 10:30 ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసి కొనని ఎడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
Petitioners/DHR తరపు న్యాయవాది పర్చూరు
Cell:- 9440638201

CPC u/or 22 ,Rule 3 Notices
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 7/2023
in
EP 28/2019
in
OS 48/2019

Between:-
లక్కాకుల సాంబశివరావు (died)వగైరాలు
.... Petitioners
V/s
అంచల శ్రీనివాసరావు (died)వగైరాలు
..... Respondents

R3)
అంచల సాయి S/o (లేటు) శ్రీనివాసరావు
R/o స్వర్ణ (Pachur DMC)

పై నెంబరు అమలు దావాలోని EA 7/2023 పిటిషన్‌లో DHR మరణించినందున DHR వారసులు 2to5 (Petitioner) లను వారసులుగా implead చేయగలదులకు పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు EA 7/2023 ది:01-05-2024 నకు వాయిదా అయి ఉన్నది కావున పైన ఉదహరించిన మీరు పైకోర్టు నందు ది 01-05-2024న ఉదయం గం 10.30ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు తీసుకొనని ఎడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందు మూలంగా తెలియపరచడమైనది.

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
Petitioners తరపు న్యాయవాది పర్చూరు
Cell:- 9440638201

పాస్‌పోర్టు పోయినది

ప్రకాశంజిల్లా నాగులుప్పలపాడు మండలం బి.నిడమానూరు గ్రామానికి చెందిన బదే రాజేంద్రరెడ్డి తండ్రి రాఘవరెడ్డి అను నాకు సంబందించిన P5270658 నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్టు బి.నిడమానూరు నుండి ఒంగోలు వెళ్ళే క్రమంలో నాగులుప్పలపాడు పెట్రోలు బంకు వద్ద చూసుకోగా కనిపించలేదు. మార్గమధ్యమంలో ఎక్కడో పోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలపగలరు.

బదే రాజేంద్రరెడ్డి
తండ్రి : రాఘవరెడ్డి
బి.నిడమానూరు
నాగులుప్పలపాడు మండలం
ప్రకాశం జిల్లా
పోన్ నెంబరు : 8790169520

ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 452/2022

కూనాల రామ సుబ్బారావు .... వాది
మరియు
మోట పోతుల వెంకటేశ్వర్లు .... ప్రతివాది
ప్రకటన

To
మోట పోతుల వెంకటేశ్వర్లు,
S/o వెంకట చలపతి,
నివాసం డోర్ నెంబర్6-127,
100 అడుగుల రోడ్డు వెంకటేశ్వర్ల కాలనీ,
ఉడ్ కాంప్లెక్స్ దగ్గర, ఒంగోలు టౌన్

పై నెంబర్ దావా లో కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనందు న కోర్టు వారు మీనోటీసు నిమిత్తం తేది 17-05-2024 కి వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలపడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
యం.గంగాధరరావు
కె.శివప్రసాదరావు
వాది తరపు అడ్వకేట్స్
ఒంగోలు

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెంబరు.3/2023
ఓ.ఎస్.నెంబరు.71/2016

పేరం కొండారెడ్డి ... డి.హెచ్.ఆర్/వాది
వర్సెస్
ఇందూరి వెంకటేశ్వర్లరెడ్డి ... జె.డి.ఆర్/ప్రతివాది

టు
ఇందూరి వెంకటేశ్వర్లరెడ్డి
తండ్రి కోటిరెడ్డి వయసు 62 సం.లు.
రెసిడెంట్స్ ఆఫ్. పసుపుగల్లు గ్రామం,
ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా.

ఆర్డర్ 21 రూలు 22

పై నెంబరు పిటిషన్ లోని జె.డి.ఆర్ కు నోటిస్ జారి నిమిత్తం కొన్ని పర్యాయములు బత్తాలు దాఖలు చేసినను ఆర్డర్ 21 రూలు 22 నోటీసు జారి నిమిత్తం జె.డి.ఆర్ తన అడ్రస్‌లో లేదు అని శ్రీ కోర్టు ప్రాసెసర్వర్ నోటీసును జారీ చేయుటకు వీలు పడనందున శ్రీ కోర్టు వారు తేది : 03-04-2024 నోటీసు జారీ నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా జారీ అగుటకు తేదీ : 30-04-2024కి వాయిదా వేసి ఉన్నారు. కనుక ఈ రోజున సదరు జెడిఆర్ పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై విషయం తెలుసు కొనవలెను. అట్లు కానిచో మీ పరోక్షమున వాజ్యం తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 30-04-2024
ఇట్లు
వి.దుర్గారావు,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9966713052

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO 292/2019
O.S NO 09/2009

బిట్వీన్
మాదిశెట్టి సుశీల ప్రసాద్ రి.బై GPA హోల్డర్
మాదిశెట్టి సుబ్రహ్మణ్య ప్రసాద్ ..... పిటిషనర్
V/s
బూదాటి వెంకట వీరాంజనేయులు వగైరా
..... రెస్పాండెంట్స్

To
R1) బూదాటి వెంకట వీరాంజనేయులు తండ్రి రంగనాయకులు వ్యాపారం,
R/o చినగానుగ పాలెం, అద్దంకి టౌన్,
మరియు మండలం అద్దంకి, డిఎంసి బాపట్ల జిల్లా

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఇన్ని పర్యాయములు నోటీసులు పంపినను జారీకానందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు మీకు జారీ చేయమని ఆర్డర్ వేసినారు. కావున మీరు 19-6-2024న తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై పై విషయము గూర్చి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున పై నెంబరు పిటిషను తీర్మానించబడునని ఇందుమూలకముగా మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
25-4-24
ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

వేలం ప్రకటన
In the court of junior civil judge Parchur
EP 38/2019
in
OS 80/2013

Between:-
తమ్మా. నారాయణరెడ్డి ....DHR.
V/s
కారుమూడి. వెంకటేశ్వర్లరెడ్డి ...JDR.

పై నెంబరు అమలు దావాలోని JDR వద్ద నుండి రావలసిన డిక్రీ బాకీని రాబట్టుకొను నిమిత్తం EP షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ది:-03-05-2024 తేదీన ఉదయం 10:30 ని.ల నుండి సాయంత్రం 5 గంటల లోగా బహిరంగ వేలము వేయుదురు . వేలం నందు పాల్గొనదలచిన వారు పైన తెలిపిన తేదీన పై కోర్టు నందు హాజరు అయి షరతులకు లోబడి వేలంలో పాల్గొన వచ్చును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Prakasam -District- Pachur SRO- parchur mandal -nutalapadu village - S.No :9/3c - an extent of AC 1-76 land of dryland there in belonged to JDR as bounded by
East : chamala Kunta
South : land belonged to karumudi subba Reddy and others
West : circar donka
North : land belong to karumudi Mastan Reddy and others
DHR value. Rs.2,50,000/-per acra
Amin value .Rs 6.00.000/-
SRO విలువ :-7.56.800:-
వేలం తేదీ :-03-05-2024
ఫర్దర్ హియరింగ్ :10-05-2024

ఇట్లు
కొల్లా నరేంద్రకుమార్
DHR తరపు అడ్వొకేటు, పర్చూరు
సెల్ : 9440638201

వేలం ప్రకటన
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 3/21
in
OS 548/2015

Between:-
మురుకొండ రఘు ....DHR.
V/s
గోరంట్ల. శివశంకరరావు ...JDR.

పైనెంబరు అమలు దావాలోని JDR నుండి రావలసిన డిక్రీ బాకీ ని రాబట్టుకొను నిమిత్తం EP షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ది :06-05-2024 వ తేదీన ఉదయం 10:30 ని.ల నుండి సాయంత్రం 5 గంటలకు లోగా బహిరంగ వేలం వేయుదురు. వేలం నందు పాల్గొనదలచిన వారు పైన తెలిపిన తేదీన పైకోర్టు నందు హాజరు అయ్యి షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది

షెడ్యూలు:

Prakasam-District - Parchur SRO - parchur Mandal-Parchur Village - An Extent of Ac- 1-70 cents of Dry Land in S.No: 17/1A belonged to JDR as bounded by
East : Land of yamarthi Subbarao
South : circar donka
West : Land of Gorantla Adiseshaiah
North : land of gorantla venkateswarlu
DHR value. Rs.3,00,000/-per acra
Amin value .Rs 17.00.000/-
SRO విలువ :-5.61.000:-
వేలం తేదీ :-06-05-2024
ఫర్దర్ హియరింగ్ :18-06-2024

ఇట్లు
కొల్లా నరేంద్రకుమార్
DHR తరపు అడ్వొకేటు, పర్చూరు
సెల్ : 9440638201

ప్రజల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-పుల్లలచెరువు: గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వైసీపీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ భార్య తాటిపర్తి భాగ్యసీమ చౌదరి కోరారు. గురువారం ఆమె మండలంలోని నరజాముల తండాలో వైసీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి వివరించారు. తన భర్త చంద్రశేఖర్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతామని తెలిపారు. తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఆయన భార్య ఉడుముల అరుణారెడ్డి, జడ్పిటిసి వాగ్యానాయక్, యండ్రపల్లి సర్పంచ్ స్వామి, నరజాముల సర్పంచ్ బాలు నాయక్, పిఆర్‌సి తండా సర్పంచ్ బద్దు నాయక్ పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద కార్మికుల ఆందోళన

కార్మికులను తొలగిస్తే ఆందోళన ఉధృతం • సిఐటియు నాయకులతో చర్చలు • తొలగించబోమని హామీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

12 సంవత్సరాల నుంచి టోల్ ప్లాజాలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్, ఎలక్ట్రీషియన్ కార్మికుల్ని మే 1 నుంచి తొలగించాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా గురువారం టంగుటూరు టోల్ ప్లాజా దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఇది దుర్మార్గమయిన చర్య అని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా టోల్ గేట్ల వద్ద పనిచేస్తున్న కార్మికులను తొలగించాలన్న ఆలోచన మంచిది కాదని అన్నారు. టంగుటూరు, బొల్లాపల్లి, కావలి టోల్ గేట్లు వద్ద ఒక్కోచోట 63 మంది చొప్పున 129 మంది కార్మికులు పనిచేస్తుంటారని అన్నారు. వీరులో ఒక్కొక్క చోట పదిమంది చొప్పున 30 మందిని తొలగించాలని కంపెనీ ప్రతినిధులు ఉత్తర్వులు ఇవ్వడంపై మండిపడ్డారు. వెంటనే ఆ ఉత్తరాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం

సిఐటియు నాయకులతో చర్చలు జరుపుతున్న కంపెనీ ప్రతినిధులు

తొలగింపు వెనక్కు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. టోల్ ప్లాజా యాజమాన్యం ప్రతినిధి గణేష్ అక్కడికి చేరుకొని సిఐటియు నాయకులతో మాట్లాడారు. తొలగింపు ఉత్తర్వు వెనక్కి తీసుకొని వారందరినీ పనిలో ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరు రాము, వి మోజెస్, టోల్ ప్లాజా కార్మికులు జి రాజశేఖర్, ఇమ్మానుయేలు, కాశి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీకి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఉపాధి కూలీ మహిళకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం జరిగింది. మండలంలోని తిమ్మాయపాలెం గ్రామం సమీపంలోని దర్శి రోడ్డు ఇటుకల బట్టీ సమీపంలో ఉపాధి కూలీలు నలుగురు రెండు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన తొట్టెంపూడి వెంకటరత్నకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే పట్టణం నుండి ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి-కనిగిరి

పామూరుకు చెందిన సయ్యద్ ఖాజా రహమతుల్లా కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లికి చెందిన తూము జనార్దన్‌రెడ్డి వద్ద రూ.1.30 లక్షలు అప్పు తీసుకొని దానికి సంబంధించి రూ.1.50 లక్షలకు ఒక చెక్కు ఇచ్చాడు. జనార్దన్‌రెడ్డి చెక్కును బ్యాంకులో వేయగా అది బౌన్స్ అయ్యింది. దాని తాలూకు కేసు ఆరు సంవత్సరాలుగా విచారణ జరిగింది. గురువారం కనిగిరి కోర్టు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కె భరత్ చంద్ర తుది తీర్పు వెలువరించారు. నిందితుడు ఖాజా రహమతుల్లాకు ఒక సంవత్సరం జైలు శిక్ష , రూ.1.50 లక్షల పరిహారం విధిస్తూ తీర్పునిచ్చారు.

ఇంటింటి ప్రచారంలో వైసీపీ అభ్యర్థి

ప్రజాశక్తి-గిద్దలూరు

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో మరల సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనకు బాటలు వేయాలని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. ఆయన పట్టణంలోని ఐదో వార్డులో గురువారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని, తద్వారా మరలా సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకుందామని అన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో పొందిన సంక్షేమ పాలనను మళ్లీ తిరిగి తెచ్చుకోవాలంటే సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మరల సీఎంగా చేసుకోవడం ఒక్కటే మార్గమని అన్నారు. ఇంటింటి ప్రచారంలో పరుచూరి నాగేశ్వరరావు, బాదం గోపాల్, బాదం వెంకటేశ్వర్లు, గర్రె సుబ్బారావు, కలువా సుబ్బారావు, బెల్లం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'మా నాన్నను గెలిపించండి'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్రతో కలిసి యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డు, ఆర్ధి బజారు, వేగినాటి కోటయ్య బజారు, ఎస్‌బిఐ రోడ్, పాత కూరగాయల మార్కెట్ రోడ్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యర్రగొండ పాలెం నియోజకవర్గంలో ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఉత్సాహం చూస్తుంటే టిడిపి ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం కలిగిందని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఎరిక్షన్‌బాబును, ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చీదెళ్ల నాగేశ్వరరావు, కొత్తమాసు సుబ్రమణ్యం, సుభాని, కామేపల్లి వెంకటేశ్వర్లు, రఫీ, ప్రభాకర్‌రావు, ఒంగోలు ఆదిరెడ్డి, రమణమ్మ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాజయ్య యాదవ్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మెదబోయిన రాజయ్య యాదవ్‌ను అధిష్టానం నియమించడంతో పెద్ద దోర్నాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజయ్య యాదవ్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు, జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకరరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జంగ్లీ వెంకటేశ్వర్లు, బంగా వెంకటేశ్వర్లు, చెంచయ్య, ప్రభుదాసు, ఆవులయ్య, ప్రకాష్, కటూరు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యను సన్మానిస్తున్న దృశ్యం

నామినేషన్ దాఖలు చేస్తున్న టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్

టిడిపి అభ్యర్థి బిఎన్ విజయకుమార్ నామినేషన్

ప్రజాశక్తి-చీమకుర్తి

సంతనూతలపాడు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక హరిహరక్షేత్రం సెంటర్ నుంచి ఆర్‌టిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి కార్యకర్తలు వేలాదిగా ఎండను సైతం లెక్కచేయకుండా తరలివచ్చారు. రిటర్నింగ్ అధికారి ఆర్ గోపాలకృష్ణకు నామినేషన్ దాఖలా చేశారు. కార్యక్రమంలో మడకసిర మాజీ ఎమ్మెల్యే యామినిబాల, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు, ఎన్ఎన్ పాడు మండలాల టిడిపి అధ్యక్షులు జి రాఘవరావు, తేళ్ల మనోజ్, మండవ జయంతిబాబు, మద్దినేని హరిబాబు, జిల్లా టిడిపి నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, కందిమళ్ల గంగాధరరావు, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, బొడ్డు రామలింగం, సూరంపల్లి హనుమంతరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, రావిపాటి రాంబాబు, బాశం శ్రీను, రాయపాటి శ్రీను, నాగరాజు, ఏడుకొండలు, ఎస్‌కె అప్‌సాలేహా, ఎస్‌కె మోమిన్, ఎస్‌కె రఫీ, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

23 మంది అభ్యర్థులు..43 నామినేషన్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: యర్రగొండపాలెం ఎస్సీ నియోజకవర్గంలో నామినేషన్ల సమయం ముగిసే సమయానికి 23 మంది అభ్యర్థులు 43 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ పి శ్రీలేఖ గురువారం తెలిపారు. టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు నాలుగు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి గొట్టెముక్కల సుజాత నాలుగు సెట్లు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేళ్ల హెప్సిబా మూడు సెట్లు, వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ నాలుగు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి తురక రత్నపాల్, ఒక సెట్టు, బిఎస్పీ అభ్యర్థి కోట పిచ్చయ్య రెండు సెట్లు, కాంగ్రెస్ అభ్యర్థి బూదాల అజితారావు నాలుగు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి కొమ్ముల రవి మూడు సెట్లు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి దూపాటి చంద్రబాబు ఒకసెట్టు, స్వతంత్ర అభ్యర్థి మంగుమూరి శ్రీనివాసులు ఒక సెట్టు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి ముటుకూరి కృపయ్య రెండు సెట్లు, వైసీపీ అభ్యర్థి తాటిపర్తి సుధాకర్ మూడు సెట్లు, బిఎస్పీ అభ్యర్థి వేశపోగు హెలి ఒక సెట్టు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదాల సురేష్ కుమార్ ఒక సెట్టు, జై భీమ్‌రావు పార్టీ అభ్యర్థి దర్శి వెంకటేశ్వర్లు ఒక సెట్టు, స్వతంత్ర అభ్యర్థి చేదూరి వెంకటేష్ ఒక సెట్టు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి కొర్రపోలు జయరావు ఒకసెట్టు, స్వతంత్ర అభ్యర్థి కొర్రపోలు పిచ్చయ్య ఒక సెట్టు, టిడిపి అభ్యర్థి కోలా శశిప్రీతం రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి గూడూరి నేసీలాలెన్ ఒక సెట్టు, స్వతంత్ర అభ్యర్థి తాటిపర్తి జాన్‌సన్, నవరంగ పార్టీ అభ్యర్థి చేదూరి వెంకటేష్ ఒక సెట్టు చొప్పున నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-దర్శి

ఇండియన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పుట్లూరు కోటేశ్వరి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావుకు సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. చివరి రోజైన గురువారం ఒక రోజే 15 నామినేషన్ దాఖలు అయినట్లు ఆర్‌ఓ తెలిపారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి గురువారం చీమకుర్తి గ్రామ రైతులు వేలం కేంద్రానికి 974 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 691 బేళ్ల కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 273 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.284 పలుకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర రూ.244.87 పలికింది. 17 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

BEFORE THE HOWBLE DEPUTY REGISTRAR OF CHITS :BAPATLA DISPUTE NO. 17 / 2019

Between:
M/s Shriram Chits Pvt Ltd.., Repalle.... .....Disputant
And
Chennu Srinivasa Rao ...Opponents

Opponent 1:- Chennu Srinivasa Rao S/o Venkata Narayana Hindu ,aged 41 years, Business and R/O Door NO 1-179 Chilakala varipalem Nagaram Mandal Bapatla (DT).

Please take notice that the above dispute is filed against opponent no.1 for recovery of amount . The same is posted to Dt. 06.05.2024. for the appearance of you before the deputy registrar of chits office district registrar ,Bapatla at 10.30 a.m. If you fail to attend the office of Deputy Registrar of chits on that day the matter will be heard and decided exparte basis on the material available.

(By Order of the Deputy Registrar of chits) Rep by its Senior Manager/GPA Holder, Shriram Chits Pvt.,Ltd.,Repalle

స్వాతంత్ర్య సమరయోధుల వర్ధంతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తుమ్మలబయలు చెంచుగూడెంలో గ్రామ విటిడిఎ ప్రెసిడెంట్ బి నాగన్న ఆధ్వర్యంలో గురువారం నల్లమల ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుల 89వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కడ గల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ వారిపై సాయుధ పోరాటాలు చేసి ప్రాణాలర్పించారని తెలిపారు. ముఖ్యంగా నల్లమల అడవిలోని పెద్ద పులులు, చిరుత పులులు, ఇతర వన్య ప్రాణులు, ఆదివాసి చెంచులను కాపాడడం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించారని తెలిపారు. చెంచులు తిరుగుబాటు చేసి ప్రాణాలర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మూగన్న, దాసరి లక్ష్మి, కుడుముల అంజయ్య, చెవుల యల్లయ్య, మంతమ్మ, భూమని మూగన్న తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK KHASIMBEE** is mother of No.**16130990H** Rank : **SPR** Name: **SHAIK SADDAM,** Resident D.No.1-231A, Vill - Gopanipalle, Post - Gopanipalle, Mandal- Komarolu, Dist - Prakasam, State: Andhra Pradesh State, Pin: 523 373,have changed my name to (NEW NAME) **SHAIK KHASIMBEE** vide affidavit dated 24-04-2024 Sworn before Notary SHAIK YASIN BASHA, GIDDALUR, PRAKASAM DISTRICT.

సార్వత్రిక సమరం

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మూడోసారి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ మహోత్సవానికి పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు మరువలేనివని అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు అట్టహాసంగా నామినేషన్ ఘట్టం ముగిసిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కూటమి సభ్యులు నిర్వహించే సభలకు ప్రజల స్పందన చూస్తుంటే ప్రజలు మార్పు కోరుతున్నట్లుందని అన్నారు. ఐదేళ్ల సైకో పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నట్లు తెలిపారు. రేపల్లె చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో తన నామినేషన్ మహోత్సవం జరగటం ప్రజల ఆశీస్సుల వల్లనే సాధ్యమని అన్నారు. నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా అండగా ఉంటానని అన్నారు. నామినేషన్‌కు వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటు వేయటం మన బాధ్యతని అన్నారు. తను ప్రజలు తమ కుటుంబ సభ్యునిగా భావించి ఓటు వేయాలని కోరారు. 2014 - 19 ఎన్నికల్లో తనను ఎంఎల్ఎగా గెలిపించారని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో రేపల్లె పట్టణాన్ని అభివృద్ధిలో పరుగు పెట్టించానని గుర్తు చేశారు. ఇంకా మిగిలిన అభివృద్ధిని చేసే అవకాశం ప్రస్తుత ఎన్నికల్లో తనకు ఇవ్వాలని కోరారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో మూడోసారి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఎంఎల్ఎగా తనను, ఎంపీగా కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. జనసేన పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్, టిడిపి నాయకులు తాత ఏడుకొండలు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ, జివి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గజమాలతో ఎంఎల్ఎ అనగానికి ఘన స్వాగతం

ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి నక్క ఆనందబాబు

అధికారంలోకి వస్తే రూ.4వేలు పెన్షను

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని చిలుమూరు లంక, సుగ్గున లంక, ఈపూర్ లంక, చింతలంక, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో మాజీ మంత్రి, టిడిపి వేమూరు అభ్యర్థి నక్కా ఆనందబాబు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వేమూరు నుంచి మూడు సార్లు పోటీ చేసి రెండు సార్లు గెలిచానని అన్నారు. ప్రస్తుతం నాలుగో సారి ప్రజల ముందుకు వచ్చినట్లు చెప్పారు. తన మీద పోటీ చేసిన వ్యక్తి ఆరు నెలల క్రితం నియోజకవర్గ వర్గం వదిలి పారిపోయాడని, ఎక్కడ నుండో వచ్చిన వ్యక్తిని ఇక్కడ పోటీకి పెట్టారని అన్నారు. ప్రజలు గమనించి ఓట్లేయాలని కోరారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ రూ.4వేలకు పెంచి ఇంటి దగ్గరనే అందిస్తామని అన్నారు. దళితుల కోసం పెట్టిన 27 పథకాలను జగన్మోహన్‌రెడ్డి రద్దు చేశారని, తాము అధికారంలోకి రాగానే ఆ పునరుద్ధరిస్తామని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు ఇస్తామని అన్నారు. అందువలన మే 13న జరుగనున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి ఉషా రాజేష్, జనసేన మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో నరేంద్ర వర్మ

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి బాపట్ల

బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి . గురువారం బాపట్ల పట్టణ 18వ వార్డు కు చెందిన చేజర్ల సతీష్ టీడీపీలో చేరారు. అదేవిధంగా 12వ వార్డు వెంగళ విహార్‌కు చెందిన పలువురు టిడిపిలో చేరారు. వారితోపాటు 30వ వార్డు ఇస్లాంపేటకు చెందిన పలువురు ముస్లిం నాయకులు నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టీడీపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపి నాయకులు కళ్లం హరనాథరెడ్డి, సలగల రాజశేఖర్ బాబు, తాతా జయప్రకాశ్ నారాయణ, గొలపల శ్రీనివాసరావు, చేజర్ల శ్రీనివాసరావు, ముళ్లంపాటి శేషు పాల్గొన్నారు.

'అన్నా' నామినేషన్

ప్రజాశక్తి - మార్కాపురం

వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గురువారం మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, ఎస్‌కె ఉస్మాలు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

ప్రజాశక్తి - మార్కాపురం

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల పర్వ ముగిసింది. ఈనెల 18నుంచి 25వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో 44 నామినేషన్లు 32మంది అభ్యర్థులు దాఖలు చేశారు. వైసీపీ తరపున అన్నా వెంకట రాంబాబు, టిడిపి తరపున కందుల నారాయణరెడ్డి, కాంగ్రెస్ తరపున సయ్యద్ అన్వర్ పోటీలో ఉన్నారు. మిగిలిన వారంతా స్వతంత్రంగా బరిలో ఉన్నారు.

ముస్లిం రిజర్వేషన్లపై వైసిపి ఫేక్ ప్రచారం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని 19వ వార్డులో టిడిపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఎంఎల్ఎగా తనను ఎంపీగా టి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, పారిశుద్ధ్య పనులు అంతంత మాత్రం గానే ఉన్నాయని, త్రాగునీటి సమస్య అధికంగా ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి రాగానే తొలి ప్రాధాన్యతగా పట్టణ ప్రజల తాగునీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జగన్‌రెడ్డి రాజకీయాలకు అర్థాలే మార్చేశాడని అన్నారు. నమ్మి ఓట్లేసిన దళితులు, మైనార్టీలను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నట్టేట ముంచాడని ఆరోపించారు. అంగన్వాడీ, మున్సిపల్ కార్మికులతోపాటు జగన్ నియమించుకున్న వాలంటీర్లు కూడా రోడ్డెక్కారని అన్నారు. సిపిఎస్ రద్దు హామీ మీద మాట తప్పి మడమ తిప్పాడని ఆరోపించారు. దశల వారీగా మద్య నిషేధం చేస్తానని ఇచ్చిన హామీ మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారని అన్నారు. ఓటమి తప్పదని గ్రహించి ముస్లింలను మభ్యపెట్టడానికి, భయ పెట్టడానికి తప్పుడు ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. టీడీపీ, బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో క్రిష్టియన్లకు, ముస్లింలకు నష్టం జరుగబోతోందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మైనార్టీలను బెదిరించి, మభ్య పెట్టి వారి ఓట్లను కొల్లగొట్టడానికి వైసీపీ ప్రయత్నిస్తోందని అన్నారు. ఎంఎల్ఎ, సీఐ, హెడ్ కానిస్టేబుల్ వేధింపులు తాళలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తారని అబద్ధపు ప్రచారం చేయిస్తున్నారని అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు, ముస్లిం మహిళలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

నరేంద్ర వర్మ ఆశీర్వదిస్తున్న మహిళలు

ప్రగతికి పాటుపడతా : వర్మ

ప్రజాశక్తి - కర్లపాలెం

పిట్టలవానిపాలెం ప్రగతికి పాటు పడతానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం, పోతనకట్ట వారిపాలెం, రామనగర్ గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సమస్యలపై తమకు పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. పంట కాలువల నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన వంటి సమస్యలు శక్తి వంచన లేకుండా పరిష్కరిస్తానని అన్నారు. గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. వైసీపీ పాలనలో పంచాయితీలకు నిధులు లేకుండా చేశాడని ఆరోపించారు. పంచాయతీల ప్రగతిని అధోగతిపాలు చేశారని అన్నారు. చంద్రబాబు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను కుల, మతాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దత్తుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఇంటింటా ప్రచారం చేపట్టారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. టిడిపి అధికారంలోకి రాగానే పథకాలతో చేకూరే లబ్ధిని వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తన తండ్రి రవికుమార్‌ను, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి హర్షవర్ధన్

టిడిపిలో చేరిన వారితో ఎంపి మాగుంట, దామచర్ల సత్య

వైసిపి అభ్యర్థి అశోక్‌బాబు నామినేషన్

ప్రజాశక్తి - వేమూరు

వైసిపి అభ్యర్థిగా వరికుట్టి అశోక్ బాబు నామినేషన్ పత్రాలను తహశీల్దారు కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి గురువారం అందజేశారు. వివిధ మండలాల నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. మరో మారు సిఎంగా ప్రజలు గెలిపిస్తారని అన్నారు. ర్యాలీలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన జాగర్లమూడి

ప్రజాశక్తి - మర్రిపూడి

మండలంలోని వేమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు జాగర్లమూడి రామారావు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య సమక్షంలో టిడిపిలో గురువారం చేరారు. సొసైటీ ప్రెసిడెంట్‌గా, ప్రకాశం జిల్లా మాజీ కిసాన్ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన రామారావును ఆయన సోదరులు జగన్మోహన్, సుబ్బారావులకు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, దామచర్ల సత్య టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాగుంట కార్యాలయం సిబ్బంది, టిడిపి సీనియర్ నాయకులు బెల్లం సత్యనారాయణ ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా సయ్యద్ జావిద్ నామినేషన్

ప్రజాశక్తి - మార్కాపురం

ఇండియా వేదిక ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థిగా సయ్యద్ అన్వర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు అందజేశారు. ఈసందర్భంగా పట్టణంలో ర్యాలి నిర్వహించారు. కాంగ్రెస్, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
శుక్రవారం 26 ఏప్రిల్ 2024

టిడిపి జెండా ఎగరేద్దాం: కొండయ్య

- విజయవంతమైన కొండయ్య నామినేషన్ ర్యాలీ
- ర్యాలీకి హాజరైన సినీ హీరో నిఖిల్, ఎమ్మెల్సీ అనురాధ
- అధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు, పవన్ అభిమానులు

ప్రజాశక్తి-చీరాల

తెలుగుదేశం పార్టీకి చీరాల కంచుకోట అని, చీరాలలో టిడిపి జెండా ఎగరవేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. గురువారం టిడిపి అభ్యర్థి కొండయ్య నామినేషన్ సందర్భంగా మండలంలోని హస్తినాపురం వినాయకుని గుడి వద్ద నుంచి ఏర్పాటు చేసిన నామినేషన్ ర్యాలీకు విశేష స్పందన కనిపించింది. దీంతో చీరాల ప్రాంతంలోనే పలు ప్రధాన రహదారులన్నీ పసుపుమయం అయ్యాయి. హస్తినాపురం, సాల్మన్ సెంటర్, ముంతవారిసెంటర్, మీదగా గడియార స్తంభం సెంటర్ కు చేరుకొని అక్కడ నుంచి అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఆ వెంటనే ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో గడియార స్తంభం సెంటర్లో ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీకి ఉన్న ఆదరణ చూస్తుంటే గెలుపు కళ్లముందే కనిపిస్తోందని అన్నారు. నామినేషన్ ర్యాలీకి టిడిపి అభ్యర్థి కొండయ్య కోడలుకు అన్నయ్య అయిన ప్రముఖ సినీ హీరో నిఖిల్ ప్రత్యేక అతిథిగా హాజరై నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. అదే విధంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, ఎమ్మెల్సీ, నియోజకవర్గ పరిశీలకురాలు పంచుమర్తి అనురాధ, డాక్టర్ సజ్జా హేమలత, సజ్జా వెంకటేశ్వర్లుతో కలిసి వెళ్లి నామినేషన్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో స్థానిక గడియారం సెంటర్లో మండేఎండలను సైతం లెక్క చేయకుండా పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, పవన్ అభిమానులు హాజరై నామినేషన్ ర్యాలీని విజయవంతం చేశారు. మేళ తాళాలతో, బాణసంచాతో కొండయ్యకు గడియారం సెంటర్లో ఘన స్వాగతం పలుకుతూ క్రేన్‌తో పూల దండలు వేశారు. గడియారం స్థంభం సెంటర్లో కొండయ్య మాట్లాడిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి స్థానిక ఆర్డిఓ కార్యాలయానికి వెళ్లి తన నామినేషన్లను దాఖలు చేశారు. కొండయ్య నామినేషన్ ర్యాలీలో, ఎమ్మెల్సీ, నియోజకవర్గ పరిశీలకురాలు పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, డాక్టర్ సజ్జా హేమలత, సజ్జా వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

సినీ హీరో నిఖిల్ అభివాదం.. చిత్రంలో కొండయ్య

40 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన 40 వైసీపీ కుటుంబాలు గురువారం యర్రగొండపాలెం లోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్రల సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. చేరిన వారిలో వెల్లంపల్లికి చెందిన మూడుసార్లు వైసీపీ వార్డు మెంబర్‌గా గెలిచిన ఆకుమళ్ల మొగలమ్మతో సహా మరో 40 దూదేకుల కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల కన్వీనర్ వలరాజు, నాయకులు నాసర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో జిల్లాకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరులోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థి జి నరేంద్ర పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు 562 మార్కులు సాధించి జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఉత్తమ ఫలితాలు సాధించిన నరేంద్రను ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల గిద్దలూరు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర నాయక్ అభినందించారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అజితారావు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశానికి మేలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దేశం ప్రజలు మొత్తం కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశం, ప్రజల భవిష్యత్తు ఎంతో బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు అన్నారు. గురువారం త్రిపురాంతకంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపికి పగ్గాలు ఇస్తే దేశం నాశనమైపోతుందని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిని, వైసీపీని నమ్ముకుంటే మోసపోతారని పేర్కొన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బిజెపిని, వైసీపీని తరమికొట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి దీవించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తనకు యర్రగొండపాలెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందన్నారు. అందుచేత తనను గెలిపిస్తే అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రువ్వల శ్రీను, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి దద్దాల నామినేషన్

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గురువారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణంలో సర్వమత ప్రార్థనలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి నా సెంటర్, ఒంగోలు బస్టాండ్, ఉప్పు రోడ్డు మీదుగా పామూరు బస్టాండ్‌కు ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ అభిమానులు భారీ గజమాలతో దద్దాల నారాయణ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి వైసీపీ శ్రేణులు తరలివచ్చి నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగనన్న తిరిగి రెండోసారి సీఎం కానున్నారని తెలిపారు. జగనన్న సంక్షేమ పాలన విజయాన్ని చేకూర్చుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పిటిసిలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతకుంట్ల సాల్మన్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, దేవకి సత్యవతి, తమ్మినేని సుజాత శ్రీరామ్, వైసిపి నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సూరసాని నరసారెడ్డి, రమణ, బోయిన శ్రీనివాసులు, యమహా వెంకటేశ్వరరెడ్డి,పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

నామినేషన్ సందర్భంగా ర్యాలీగా వెళుతున్న దద్దాల నారాయణ యాదవ్

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా: బూచేపల్లి

ప్రజాశక్తి-ముండ్లమూరు

ఆదరించండి.. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అని వైసిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. ముండ్లమూరు మండలంలోని జమ్మలమడక, మక్కినవారిపాలెం గ్రామాలలో గురువారం మన ఊరికి మన శివన్న పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో కుటుంబ సభ్యులతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులు పూలమాలలతో గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైతన్య రథం పైనుంచి మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబాన్ని మూడోసారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నలబోలు వెంకటేశ్వరరావు, ఎంపీపీ సుంకర సునీత, బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజస్ రత్నం రాజు, మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి, జానకి రామయ్య, బంక రమణమ్మ నాగిరెడ్డి, ఆంజనేయ డెయిరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, పసుపుగల్లు ఉప సర్పంచి బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, గూడాల సుబ్బారెడ్డి, గోపనబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న మాగుంట కోడలు చందనారెడ్డి

మామ కోసం కోడలు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఉన్న మాగుంట శ్రీనివాసరెడ్డి కోసం ఆయన కోడలు మాగుంట రాఘవరెడ్డి సతీమణి మాగుంట చందనారెడ్డి గురువారం శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి పంచాయతీ లోని తిరుమల పట్టాభి నగర్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ నుంచి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని గెలిపించడం ద్వారా ఈ రాష్ట్రంతో పాటు కొండేపి నియోజకవర్గం అభివృద్ధిలో ముందు ఉంటుందని వివరించారు. అనంతరం వైసిపి నుంచి టిడిపిలో చేరిన వారికి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, మించల బ్రహ్మయ్య, నర్రా రాంబాబు, శీలం చంటి, మాధవరావు, సుబ్బారావు, వేల్పుల వెంకటరావు తదితరులు ఉన్నారు.

'నా పేరు ఊహశ్రీ'

- నాన్న అవసరం మాకంటే కనిగిరి ప్రజలకే ఎక్కువ
- భావోద్వేగ ప్రసంగంతో ఆకట్టుకున్న ఉగ్ర తనయ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న ఆయన తనయ ఊహశ్రీ భావోద్వేగానికి గురై ప్రసంగించిన తీరు డాక్టర్ ఉగ్రను కంటతడి పెట్టించింది. ప్రజల మనసును కదిలించిం ది. ఆమె ప్రసంగం ఆమె మాటల్లోనే.. నా పేరు ఊహ శ్రీ.. నాకు 5 ఏళ్ల వయసు.. నా తమ్ముడు జయసింహారెడ్డికి 2 ఏళ్ల వయసు నుంచే మా నాన్న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాకు అందుబాటులో ఉండలేదు. అల్లారుముద్దుగా ఆటలాడుకుంటూ సంతోషంగా మా ఇద్దరితో గడపాల్సిన మా నాన్న మాతో ఉండే దాని కంటే ఎక్కువగా కనిగిరి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్నారు. 'నాన్నా నా బర్త్ డేకు మీరు తప్పనిసరిగా రావాలి' అన్నాను. 'పెళ్లి రోజు కేక్ తెచ్చి పెట్టాము రండి నాన్నా' అంటూ ఇంటిల్లిపాదీ అడిగాము. ఇలా నాన్నను ఎన్నోసార్లు అడిగాను. ఆయన 'కనిగిరిలో వున్నాను అమ్మా.. ఐ క్యాంప్ వుంది.. పార్టీ మీటింగ్ వుంది నేను కనిగిరిలో ఉండాలి, రాలేను' అని అడిగిన ప్రతిసారీ అన్నారు. ఆ సమయంలో ఎంతో బాధ పడ్డాను. నాన్న రాలేదని అప్పుడు బాధ పడ్డాను. అయితే నాలు గు రోజులుగా ఇక్కడ తిరిగితే తెలిసింది నాన్న ఎందుకు దూరంగా ఉన్నాడో. ఇప్పుడు నాకు ఎంతో గర్వంగా వుంది. మా నాన్న ప్రజల కోసం పని చేస్తున్నారని, మా కంటే మా నాన్న అవసరం, ఆసరా ఈ కనిగిరి ప్రజలకి అవసరం ఎక్కువ ఉందని. ఐ లవ్ యు నాన్న.. ఐ లవ్ యు నాన్న అంటూ భావోద్వేగానికి గురైన ఊహశ్రీ ప్రసంగిం చిన తీరు ఆమె తండ్రి, కనిగిరి టిడిపి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డిని కంటతడి పెట్టించింది. టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో పాటు ఉగ్ర అభిమానులు, ప్రజల మనసును కదిలించి ఆలోచింపజేసింది.

ప్రసంగిస్తున్న ఊహశ్రీ

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి: మంత్రి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాలు పాటు పార్టీలకు అతీతంగా చేపట్టిన సంక్షేమ పథకాలు వైసిపిని గెలిపిస్తాయని ఆ పార్టీ కొండేపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం జరుగుమల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కామేపల్లిలోని పోలేరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి వీరాపురం కొత్తపాలెం, పచ్చవ గ్రామాలలో పర్యటించారు. వైసిపి కొండేపి నియోజకవర్గంలో గెలవకపోవడం వలన అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపిస్తే ఇక్కడ అభివృద్ధి వేగంగా సాగుతుందని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బత్తిన మదన మనోహర్, పిన్నిక శ్రీనివాసరావు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఆదిమూలపు సురేష్

కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పగడాల పెద్ద రంగస్వామి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన ముందుగా పట్టణంలోని రాచర్ల గేట్ సెంటర్‌లోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద నుంచి సిపిఎం నాయకుల మద్దతుతో ర్యాలీగా బయలుదేరి తహశీల్దారు కార్యాలయం వరకు వెళ్లారు. అక్కడ రిటర్నింగ్ అధికారి నాగజ్యోతికి ఆయన తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట సిపిఎం నాయకులు టి ఆవులయ్య, బండ నరసింహులు తదితరులు ఉన్నారు.

పాస్టర్లకు గౌరవ వేతనం శుభపరిణామం

ప్రజాశక్తి-దర్శి: పాస్టర్లకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గౌరవ వేతనం ఇవ్వడం శుభ పరిణామం అని వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక గణేష్ గెస్ట్ హౌస్‌లో పాస్టర్లతో దేవ ప్రసాదు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాస్టర్లు అందరికీ మొట్టమొదటిసారిగా గౌరవ వేతనం ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు.

పేదల అభివృద్ధే ధ్యేయం : కోన

ప్రజాశక్తి - కర్లపాలెం

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సిఎం కావాలని, బాపట్ల ఎంఎల్ఎగా కోన రఘుపతిని గెలిపించాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ అన్నారు. మండలం లోని బుద్ధాం గ్రామంలో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంఎల్ఏగా కోన రఘుపతి, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి పథకాన్ని పేదల సంక్షేమం కోసమే సిఎం వైఎస్ జగన్ రూపొందించారని అన్నారు. బాపట్ల నియోజకవర్గాన్ని కోన రఘుపతి అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు, ఎంపిపి యారం వనజ, ఉపాధ్యక్షులు కాగిత బుల్లియ్య, సర్పంచులు అంకమ్మ, భానుప్రసాద్, ఎంపీటీసీ ఆసిఫ్ ఆలీ, గొర్ల కమల, నాయకులు హరిబాబు రాజు, గొర్ల సుబ్బారావు, కంకిపాటి నాగరాజు, బుల్లెట్ నాగరాజు, మనోహర్, బెనర్జీ, నాగరాజురెడ్డి, అంకిరెడ్డి, రవికుమార్, కాగిత ఆనంద్, షంషీర్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న కోన వెంకట్

అనధికార బోర్డులను తొలగింపు

- ఎన్నికల కమిషన్ ఆదేశాల అమలుకు సహకరించాలి
- టౌన్ ప్లానింగ్ అధికారి మల్లికార్జునరావు

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలో అనధికారికంగా ఉన్న ప్రకటనల బోర్డులను, హోర్డింగులను నగర పంచాయతీ అధికారులు గురువారం తొలగించారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో టౌన్ ప్లానింగ్ అధికారి ఎస్ మల్లికార్జునరావు పర్యవేక్షణలో అనుమతి లేని బోర్డులను తొలగించారు. ఇసి ఆదేశాలు మేరకు తొలగిస్తున్నట్లు తెలిపారు. విశ్వనాథపురం, బస్టాండ్ సమీపంలో తొలగించారు. కొన్ని రోజుల క్రితం బోర్డులు తొలగించాలని నోటీసులు ఇచ్చిన పటికీ పట్టించు చుకోక పోవడంతో తామే తొలగిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే బోర్డులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో తామే తొలగిస్తామని హెచ్చరించారు.

రోడ్డు ఆక్రమణలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

గాయపడిన విలేఖరికి 'అన్నా' ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - పొదిలి

ఈనెల 22న కంబాలపాడు గ్రామం వద్ద మోటార్ సైకిల్ అదుపు తప్పి తీవ్రంగా గాయపడిన పొదిలి మండల సాక్షి రూరల్ విలేకరి మోర శ్రీనివాస రెడ్డికి మార్కాపురం వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు ఆర్థిక సహాయం గురువారం అందించారు. తలకు, చేతులకు తీవ్ర గాయాలైన శ్రీనివాసరెడ్డి ఒంగోలులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. పొదిలి పాత్రికేయ మిత్రుల ద్వారా సమాచారం తెలుసుకున్న అన్నా వెంకట రాంబాబు మానవతా దృక్పథంతో శ్రీనివాసరెడ్డికి వైద్యశాల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పొదిలి మీడియా ప్రతినిధులు ముఖ్యా వెంకటేశ్వర్‌రెడ్డి, వడ్డే వేణు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతున్న విలేకరి శ్రీనివాసరెడ్డి

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపితోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని ఉలుపాలెం, నల్లూరిపాలెం, పోటుమేరక, తుమ్మల గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గజమాలతో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి ఆశీర్వదించారు. తమ పల్లెలు మెచ్చిన నాయకుడు అంటూ స్వాగతించారు. నల్లూరిపాలెం గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లా డారు. టిడిపితోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని అన్నారు. దోచుకోవటం, దాచుకోవడం తప్ప రాష్ట్ర అభివృద్ధి శూన్యమని అన్నారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకో పాలనకు ముగింపు పలకాలని కోరారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడ్డట్లు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు వివరించి కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాసరావు, పంతాన్ని మురళీధరరావు, వెనిగళ్ల సుబ్రమణ్యం, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, కమతం శివ సుబ్రహ్మణ్యం, ధర్మ తేజ, వీరవల్లి శివరామకృష్ణ, యలవర్తి లక్ష్మి, గొట్టిపాటి మహేష్ పాల్గొన్నారు.

సమావేశంలో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

యడం హరిత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక 2వ వార్డులో వైసీపీ అభ్యర్థి యడం బాలాజీ సతీమణి హరిత గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మే 13న జరిగే ఎన్నికల్లో బాలాజీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు పేదలకు ఎంతో మేలు చేశాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కోటా ప్రసన్న, తులసి నాగమణి, ఒగ్గిశెట్టి లక్ష్మీ, గాదె సుజాత, ఒట్టె విజయ, నాయకులు కఠారి అప్పారావు, తులసి శివనాగేశ్వరరావు, ఒగ్గిశెట్టి ప్రసాద్, కోటా శ్రీనివాసరావు, గాజుల రమేష్, షేక్ అహమద్ బాషా, గాదె సురేష్, లంకా శివ, ఆకుల హేమంత్, షేక్ కాలేషా, గోగుల పూర్ణ పాల్గొన్నారు.

19 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - బాపట్ల

సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ చివరి రోజైన గురువారం బాపట్ల అసెంబ్లీకి 19మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి చామకూరి శ్రీధర్ విలేఖరులకు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి గంటా అంజిబాబు, స్వతంత్ర అభ్యర్థి కట్టా కొర్నేలియా, జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి గంటా నవీన్ కుమార్, స్వతంత్ర అభ్యర్థులు పిన్నిబోయిన ప్రసాద్, పిల్లి శేఖర్, తులసిరావు వాసు, వడ్డిముక్కల డేవిడ్, దెందుకూరి సీతారామరాజు, పఠాన్ మహబూబ్ ఖాన్, బేతాళం యశ్వంత్, సలగల రాజా, పద్మభూషణ శర్మ వివి కస్తూరి, కొచ్చెర్ల విజయరాజు, పిట్టు బాసిరెడ్డి, కటికల శివ భాగ్యారావు, టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు, జై మహాభారత్ అభ్యర్థి అక్కల రాంబాబురెడ్డి, టిడిపి తరపున హరి కుమారి వేగేశన, తెలుగు విజయం అభ్యర్థి బెజ్జం మల్లికార్జునరావు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

ప్రమాదానికి కారణమైన వాహనం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పంగులూరు

అతివేగంగా వాహనాన్ని నడపడం వల్ల ఒక వ్యక్తి ప్రాణం కల్పోయినట్లు రేణింగవరం ఎస్ఐ కె తిరుపతిరావు తెలిపారు. మండలంలోని కొండమంజు లూరు రెవిన్యూ పరిధిలో జాతీయ రహదారిపై ఒంగోలు వైర్ ఎదురుగా బుధవారం రాత్రి ముప్పవరం గ్రామానికి చెందిన కొండ్రు జోసఫ్ కిషోర్(22), హర్షిణి డిగ్రీ కాలేజ్ విద్యార్థులైన గద్దల చందు, ముళ్ళమూరు గ్రామానికి చెందిన గోపనబోయిన వెంకట ప్రవీణ్ అనే వ్యక్తులు నడిచి వెళుతుండగా వెనుకగా పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం కొండలరాయునిపాలెం గ్రామానికి చెందిన షేక్ ఖాసిం అనే వ్యక్తి అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా తన వాహనాన్ని నడుపుతూ వెనుక నుండి ముగ్గురిని ఢీ కొంట్టాడు. ఈ ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తీవ్రగాయాలైన కొండ్రు జోసఫ్ కిషోర్ మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. జోసఫ్ కిషోర్‌కు ఇంకా వివాహం కాలేదని, ప్రస్తుతం మార్టూరులోని హర్షిణి కాలేజీ బస్ డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భారీ ర్యాలీ నిర్వహిస్తున్న కందుల నారాయణరెడ్డి, రాఘవరెడ్డి

టిడిపి అభ్యర్థి కందుల నామినేషన్

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

టిడిపి, జనసేన, బిజెపి కూటమి సమన్వయంతో టిడిపి జెండా ఎగరవేస్తామని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక జవహర్ నగర్ కాలనీలోని ఆయన స్వగృహం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయనతోపాటు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డిని క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు నామినేషన్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. భూ కబ్జాదారులు, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి పాలకులను ఇంటికి సాగనంపుతామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెఇఇలో తనిష్క్‌కు ర్యాంకు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో విజయవాడ నారాయణ కళాశాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న గ్రామానికి చెందిన తనిష్క్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 98.90 పర్సంటేజ్‌తో17616వ ర్యాంకు పొందాడు. ఈడబ్ల్యుఎస్ క్యాటగిరిలో 2675వ ర్యాంకు సాధించడం పట్ల విద్యార్థి తల్లి, దండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. నారాయణ విద్యా సంస్థలకు విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు అభినందించారు.


వేల్పూరి తనిష్క్

మృతదేహానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నేత సిద్ధయ్య

వివేకానందకు సిపిఎం ఘన నివాళి

ప్రజాశక్తి - మార్కాపురం

సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఏనుగుల పుల్లయ్య కుమారుడు వివేకానంద స్వామి అనారోగ్యంతో మృతి చెందారు. వివేకానంద క్రియలు పట్టణ సమీపంలోని నాగులవరం రోడ్డులో గురువారం జరిగాయి. అంత్యక్రియల్లో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై సిద్ధయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, సిపిఎం నాయకులు డికెఎం రఫీ, కాంగ్రెస్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చెర్లంచర్ల బాలమురళీకృష్ణ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మేఘనకు జెఇఇలో ర్యాంకు

ప్రజాశక్తి - అద్దంకి

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజయవాడ నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివిన అద్దంకి పట్టణానికి చెందిన విద్యార్థిని సిహెచ్ మేఘన ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 608వ ర్యాంకు, ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో 63వ ర్యాంకు సాధించిందని తల్లి, దండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయాన్ని సాధింపచేసిన విజయవాడ నారాయణ కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

సిహెచ్ మేఘన

నామినేషన్ ర్యాలీకి తరలి వెళ్లిన టిడిపి నాయకులు

కందుల నామినేషన్‌కు తరలిన శ్రేణులు

ప్రజాశక్తి - పొదిలి

మార్కాపురంలో టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి నామినేషన్ ర్యాలీకి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. టిడిపి నాయకులు కాటు వెంకట్ నారాయణ బాబు, గునుపూడి భాస్కర్, వరికుంట్ల అనిల్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఇమామ్ సాహెబ్, అన్నవరం శ్రీదేవి, పులి వెంకటేశ్వర్‌రెడ్డి, కొండాయపాలెం సీనియర్ నాయకులు సుబ్బారావు, మల్లవరం తెలుగు యువత నాయకులు వెంకట్రావు, ఈగలపాడు సర్పంచ్ సన్నపురెడ్డి సుబ్బులు, మీగడ ఓబులురెడ్డి, ముల్లా కుర్దుష్, యర్రంరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి తరలి వెళ్లారు.

30న శిడి మహోత్సవం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు శ్రీ పోలేరమ్మ 54వ వార్షిక సిడి మహోత్సవం ఈ నెల 30న జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు వి ప్రభాకరరెడ్డి, వి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభలు ఆకర్షణగా ఉంటాయని తెలిపారు.

ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిక

టిడిపిలో చేరిన నేతలతో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

భావితరాల భవిష్యత్తు కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు టిడిపితో కలిసి రావాలని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు కోరారు. ఇసుకదర్శి లోని తన క్యాంపు కార్యాలయంలో మార్టూరు, పెద్దగంజాం, ఉప్పుటూరు, గర్నెపూడి, కోనంకి గ్రామాల నుంచి వైసిపి కార్యకర్తలు, నాయకులు టిడిపిలో గురువారం చేరారు. వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకం, విధ్వంసం, దౌర్జన్యం, దోపిడి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రజలంతా భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించి జరగబోయే ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమనే నమ్మకంతో రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. పెద్దగంజాంకు చెందిన వైసిపి నాయకులు భీమవరపు సుందరకొండ, ఆముదాలపల్లి శివ, భీమవరపు రాములు, ఆముదాలపల్లి గోపి, భీమవరపు శ్రీను, మాటూరి రామచంద్ర, ఆముదాలపల్లి అంకమ్మరావు, భీమవరపు శ్రీనివాసరావు, ఆముదాలపల్లి మురళి, భీమవరపు కోటయ్య, భీమవరపు వెంకటేష్, నూటక్కి కోటేశ్వరరావు, ఉప్పుటూరు నుండి పాలేరు శివ నాగేశ్వరరావు, షేక్ కరిముల్లా, ఉరుమ కుమార వీరభద్రరావు, కొమ్మన బోయిన కోటయ్య, షేక్ ఖాసింబుడే, గర్నెపూడి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ వలీ, షేక్ కాసింబుడే, పటాన్ నాగూర్ మీర్ సా, షేక్ నాగూర్ వలి, పటాన్ సుభాని, కోరిటాల ఈశ్వరచంద్ర, మార్టూరు నుండి పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉయ్యాల ఆంజనేయులు, పాలపర్తి రత్తయ్య, పాలపర్తి నాగరాజు, పాలపర్తి కోటేశ్వరరావు, అలపర్తి వీరబ్రహ్మం, ఉయ్యాల నరేంద్ర, పేరం అనిల్, మార్టూరు తూర్పు బజారుకు చెందిన దగ్గుబాటి సుధాకర్, దగ్గుబాటి సురేష్, మక్కెన రమణ, కోటి శ్రీనివాసరావు, దాసి రక్షణ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో చేరారు.

మలేరియా నివారణపై అవగాహన

బాపట్లలో మలేరియా వ్యాధి నిర్మూలన ర్యాలి

మార్కాపురంలో మలేరియాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - బాపట్ల

దోమల నిర్మూలనే మలేరియా వ్యాధి నిర్మూలనకు మార్గమని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణంలో వైద్య ఆరోగ్య సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలను సమూలంగా నిర్మూలించి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధుల నుండి ప్రజలు రక్షణ పొందాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ఏకైక మార్గమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి టి వెంకటేశ్వర్లు, మలేరియా విభాగం జిల్లా అధికారి వై రాజకుమార్, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం : మలేరియా వ్యాధి నివారణ మన చేతుల్లోనే ఉందని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కె పద్మావతి అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణంలో అవగాహన ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా నివారణకు దోమతెరలు కచ్చితంగా వాడాలని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్ నాగేందరరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ బి యశోద, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ మలేరియా నివారణ బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ప్రసాద్, ఎస్యుఒ శేషగిరిరావు, సూపర్ వైజర్లు నాగేశ్వరావు, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది సునంద, రారాజు, కోటేశ్వరరావు, ఎంఎల్హెచ్పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక పిహెచ్సి సిబ్బంది ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ సెంటర్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ జె నిర్మల్ కుమార్ మాట్లాడారు. మలేరియా పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దోమ కాటు నుంచి రక్షణ పొందాలని అన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. మెరుగైన చికిత్స కొరకు దగ్గరలోని పిహెచ్సిలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోత్స్న, ఉమాదేవి, సిబ్బంది ప్రసన్నకుమారి, శేషగిరిరావు, ఎం భూపాల్రెడ్డి, జి రవి, నిర్మలమ్మ, విజయ కుమారి, సలీం పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక పిహెచ్సి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ డిఎల్ పద్మజ మాట్లాడుతూ మలేరియా వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దోమల నివారణతో మలేరియా నివారించవచ్చని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మలేరియా మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసన్న బాబు, వైద్య సిబ్బంది ఉన్నారు.

కారంచేడు : మండలంలోని స్వర్ణ గ్రామంలో మలేరియా వ్యతిరేక దినోత్సవం గురువారం నిర్వహించారు. స్థానిక పిహెచ్సి నుండి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ నాగేశ్వరరావు, మాధురి సిఫోరా, ల్యాబ్ టెక్నీషియన్ బి శంకర్, మల్లేశ్వరి, అనూష, అశ్విని, నాగలక్ష్మి, సౌజన్య, బేబీ, సింగమ్మ, పద్మ పాల్గొన్నారు.

పర్చూరు : దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహిఇంచారు. మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

భట్టిప్రోలులో మలేరియా ర్యాలీలో వైద్య సిబ్బంది

యద్దనపూడిలో ర్యాలి నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

జెఇఇలో మెరిసిన 'శ్రీమమత'

పిబివి కామేశ్వరరావు

పి దేవమణికంఠ

మద్దినేని స్నేహ

ప్రజాశక్తి - అద్దంకి

జెఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో పట్టణానికి చెందిన పిబివి కామేశ్వరరావు 99.97 పర్సంటైల్ మార్కులతో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో ఎఐఆర్ 527వ ర్యాంకు సాధించినట్లు శ్రీ మమత ఐఐటి ఫౌండేషన్ యాజమాన్యం తెలిపారు. దీనితోపాటు మద్దినేని స్నేహ 99.46, పి దేవ మణికంఠ 97.40 పర్సంటైల్ సాధించారని తెలిపారు. వీరు ముగ్గురు తమ పూర్వ విద్యార్థులైనందున సంతోషిస్తున్నామని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులతో పాటు వారి తల్లి, దండ్రులకు అభినందనలు తెలిపారు.

పట్టణంలో కానరాని చలివేంద్రాలు

తాగునీటికి అవస్థలు పడుతున్న పట్టణ ప్రజలు

ప్రజాశక్తి - రేపల్లె

గ్రామాలతో పాటు పట్టణంలో తాగునీటి చలివేంద్రాలు కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ మజ్జిగ, మంచినీరు ఎక్కడా కానరాలేదు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా చలివేంద్రాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. అయితే ఎక్కడా చలివేంద్రాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించ లేదు. అక్కడక్కడ స్వచ్ఛంద సంస్థలు మాత్రం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. అయినా పూర్తి స్థాయిలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు త్రాగు నీరు అందడం లేదు. తాగునీళ్ల కోసం వెళ్ళిన ప్రజలకు ఖాళీ వాటర్ క్యాన్లు దర్శనం ఇస్తున్నాయి. అధికారులు స్పందించి రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దృష్టిలో పెట్టుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేసి, మంచినీరు ఉదయం నుండి సాయంత్రం వరకు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సొమ్ము చేసుకుంటున్న వాటర్ ప్లాంట్ల యజమానులు

పట్టణంలో తాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే వాటర్ ప్లాంట్ల యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర అవసరాలకు ఏదోఒక విధంగా ఇబ్బందులు పడుతూ నీటిని తెచ్చుకుంటున్నారు. తాగేందుకు, వంటకు మాత్రం నీరు దొరక్క తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వాటర్ ప్లాంట్లను ప్రజలు ఆశ్రయిస్తున్నారు. 20లీటర్ల క్యాన్ రూ.20 నుంచి రూ.30 వరకు చెల్లించాల్సి వస్తుంది. పేదలు తమ సంపాదనలో నీటి కోసం ఖర్చు చేయాల్సి రావడంతో తమ పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రచార నిర్వహిస్తున్న రాంబాబు

ఆదరించండి అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి - మార్కాపురం

సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి వివక్ష లేని పాలన అందించారని, ఆయన పాలనలోనే ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. తర్లపాడు మండలంలోని గానుగపెంట గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లో సేవ కోసం వచ్చానని చెప్పారు. ఎంఎల్ఎ పదవిని ప్రజల అభివృద్ధి కోసమే వినియోగిస్తానని చెప్పారు. గిద్దలూరు నియోజకవర్గం ఎంఎల్ఎగా రెండు పర్యాయాలు పనిచేశానని అన్నారు. మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు కూడా నిస్వార్థంగా సేవలందించేందుకు తనను గెలిపించాలని కోరారు. అభ్యర్థుల మంచి చెడును కూడా ప్రజలు ఆలోచించాలని కోరారు. మే 13న జరిగే పోలింగ్లో తనతో పాటు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో తర్లపాడు జడ్పిటిసి వెన్న ఇందిరా, సూరెడ్డి భూలక్ష్మి, వెన్నా హనుమారెడ్డి పాల్గొన్నారు.

నామినేషన్ అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీలక్ష్మి జ్యోతి

కాంగ్రెస్ అభ్యర్థి జ్యోతి నామినేషన్

ప్రజాశక్తి - పర్చూరు

అసెంబ్లీ స్థానానికి గురువారం ఒక్కరోజు 14మంది నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఒ గంధం రవీందర్ తెలిపారు. టిడిపి తరపున ఏలూరు సాంబశివరావు, వైసిపి తరపున గోపాలం దీపక్, కాంగ్రెస్ తరపున నల్లగోర్ల శివ శ్రీలక్ష్మి జ్యోతి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాళ్లందరూ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు

27న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - మార్కాపురం

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమో కోర్సుల ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్షలు ఈనెల 27న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగనున్నారు. పట్టణంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో 1578 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. స్థానిక జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, సాయి సాధన జూనియర్ కళాశాల, డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని మార్కాపురం కేంద్ర అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ రాజబాబు సూచించారు. ఉదయం 9:30 నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తారని తెలిపారు. 11గంటల తర్వాత అనుమతి ఉండదని అన్నారు.

46 నామినేషన్లు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల అసెంబ్లీకి మే 13న జరిగే సాధారణ ఎన్నికలకు ఈనెల 18నుండి 25 వరకు మొత్తంగా 46మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చామకూరి శ్రీధర్ తెలిపారు. 26న శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరుగుతుందని అన్నారు. ఈనెల 29లోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు.

ఇండియా వేదికతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

- కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి
- ఇండియా వేదిక భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇండియా వేదికతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత లాయర్ పేట సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సిపిఐ జెండాలు రెపరెపలాడాయి. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ఒంగోలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి దినేష్ కుమార్‌కు ఈదా సుధాకర్ రెడ్డి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వామపక్షాలు, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఒంగోలు పార్లమెంట్‌కు పోటీ చేస్తున్నామన్నారు. తాను ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించానని, చదువు అంతా ఒంగోలులోనే గడిచిందన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

గతంలో ఇండియన్ ఆర్మీలో పనిచేశానని, న్యాయవాదిగా ఒంగోలులో ప్రాక్టీస్ చేశానని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న తనకు ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానికుడు కాదని, ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గం, ఏ గ్రామం ఎక్కడెక్కడ ఉన్నాయో కూడా తెలియదన్నారు. జిల్లా సమస్యల పట్ల అవగాహన లేదని, అవినీతిపరునిగా, భూ కబ్జాల నేతగా పేరు గడించారన్నారు. చివరకు ఆయన పని చేసే నియోజకవర్గం లో శ్మశానాలను కూడా వదల లేదని, ఎర్రచందనం స్మగ్లర్ గా ఈపాటికి అతనిపై ఎన్నో కేసులు ఉన్నాయన్నారు. దాదాపు 25 సంవత్సరాలు ప్రకాశం జిల్లాలో ఎంపీగా పని చేసిన మాగుంట శ్రీనివాసరెడ్డికి జిల్లా అభివద్ధి పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కేవలం తన వ్యాపారాలు చూసుకోవడం, సొంత పనులు చూసుకోవడంతోనే పరిమితమయ్యారన్నారు. జిల్లాకు ఒక ఫ్యాక్టరీ, పరిశ్రమ తెచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన దాఖలాలు లేవన్నారు. ఇలాంటి వారు జిల్లాకు అవసరమా అని ప్రశ్నించారు. కేవలం రెడ్డి ఆధిపత్యం పోతుందనే భయంతోనే మార్కాపురం జిల్లా కాకుండా అడ్డుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదికి మహిళలకు లక్ష రూపాయలు వరకూ వారి ఖాతాలలో జమ చేస్తారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందదన్నారు. యువతకు ఉద్యోగాలు దొరుకుతాయన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తారని, సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ తమిళనాడు ఇన్‌ఛార్జి, ఎఐసిసి కార్యదర్శి సిరివెళ్ల ప్రసాద్, ఎస్‌సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జునరావు, సిపిఎం జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, జి.రమేష్, పెంట్యాల హనుమంత రావు, సిపిఐ జిల్లా నాయకులు ఎస్‌డి.సర్దార్, పివిఆర్.చౌదరి, ఉప్పుటూరి ప్రకాశరావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు ఉంగరాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, షేక్ రసూల్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలినేని శ్రీనివాసరెడ్డిని బలపరచాలి : శచీదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఓట్లు వేసి బలపరచాలని ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి కోరారు. 'మహిళలతో మమేకం..స్త్రీ శక్తితో శచిదేవి ' కార్యక్రమంలో భాగంగా స్థానిక 20వ డివిజన్ భాగ్యనగర్, పాత రిజిస్ట్రేషన్ ఆఫీసు ప్రాంతాలలో గురువారం శచీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. గడిచిన ఐదేళ్ల కాలంలో 20వ డివిజన్‌లో సుమారు రూ.13కోట్ల విలువైన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, సుమారు రూ.6 కోట్ల విలువైన అభివృద్ధి

ప్రచారం నిర్వహిస్తున్న బాలినేని శచీదేవి

కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందని, బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పసుపులేటి విజయలక్ష్మి, వైసిపి నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, మోడుబోయిన సురేష్, ధూళిపాళ ప్రసాద్, శంకర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, బ్రహ్మారెడ్డి, నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల పార్లమెంట్‌కు 34 నామినేషన్లు

బాపట్ల జిల్లా : బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గానికి మొత్తంగా 34 సెట్ల నామినేషన్లు దాఖలు య్యాయి. చివరిరోజు గురువారం 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు గడువు ముగిసే సమ యానికి ఆర్ఓ కార్యాలయానికి చేరుకున్న అందరి వద్ద నుంచి నామినేషన్లు స్వీకరిం చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు,ఎఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ సరస్వతి' విద్యార్థులకు అత్యధిక పర్సంటైల్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జెఇఇ మెయిన్స్‌లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు అత్యధిక పర్సంటైల్ సాధించి జాతీయ స్థాయిలో మరోసారి ప్రకాశం జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేశారు. కె. గోపీచంద్ 99.33 తో టాప్ పర్సంటైల్ సాధించారు. కె.సాకేత్ సాయిరామ్ 99.27 పర్సంటైల్, ఆర్. చంద్రవిహారిక 98.91 పర్సంటైల్, కె.సాయికిరణ్ 97.46 పర్సంటైల్, ఎస్. ఇంద్రసేనారెడ్డి 96.33 పర్సంటైల్, పి. మధుచంద్రిక 95.38 పర్సంటైల్ సాధించారు. జెఇఇ మెయిన్స్ 2024 ఆలిండియా కేటగిరిలో జి. వెంకట పవన్ కుమార్ 335 ర్యాంకు, పి.వైష్ణవి 1,670 ర్యాంకు, బి.శివ నాగరాజు 1,714 ర్యాంకు, కె.సాకేత్ సాయిరామ్ 1,736, ఆర్. చంద్రవిహారిక 2,641 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి విద్యా సంస్థల చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ జెఇఇ మెయిన్స్‌లో సాధారణ విద్యార్థులతో

మాట్లాడుతున్న శ్రీసరస్వతి విద్యాసంస్థల చైర్మన్ రమణారెడ్డి

అసాధారణ ఫలితాలు సాధించామన్నారు. 90 పర్సంటైల్ పైగా 16 మంది, 80 పర్సంటైల్ పైగా నలుగురు, 70 పర్సంటైల్ పైగా 110 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. జెఇఇ మెయిన్స్ అడ్వాన్స్-2024లో ఆలిండియా కేటగిరిలో 6 ర్యాంకులు వచ్చాయన్నారు. జాతీయ స్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులు, సహకరించిన అధ్యాపకులు, డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ. గణేష్ రెడ్డి, ఎ.గంగా శంకర రెడ్డి, సిఇఒ ఎన్.వి. సురేష్, డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

శీహర్షిణి విద్యార్థినికి 935 ర్యాంకు

జెఇఇ మెయిన్స్ శ్రీ హర్షిణి విద్యా సంస్థల విద్యార్థిని వల్లెపు రేణుక (పిడబ్ల్యుడి) విభాగంలో ఆలిండియా 935వ ర్యాంకు సాధించింది. ఈ

సందర్భంగా కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. సభలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ అతి తక్కువ మంది విద్యార్థులతో ప్రతి సంవత్సరం జెఇఇ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకులను సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ విజయాన్ని కారణమైన అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

రాణించిన శ్రీ ప్రతిభ విద్యార్థులు

జెఇఇ మెయిన్స్ శ్రీ ప్రతిభ విద్యార్థులు రాణించారు. వెన్న జయచంద్రారెడ్డి ఆలిండియా 535 ర్యాంకు, కండ్లగుంట పూజిత 1,423 ర్యాంకు సాధించారు. అదేవిధంగా 6,640, 8,735, 10,669, 11,253, 15,454, 17,044 ర్యాంకులు వచ్చాయి. నందకంటి వెంకట తరుణ్ కృష్ణ 97.98 పర్సంటైల్, పుల్లూరి గోవర్ధన్ 97.35 పర్సంటైల్, రావి మహేష్ చౌదరి 95.73 పర్సంటైల్, గట్టమనేని మోహిత సాయి 95.50 పర్సంటైల్, తోట అవినాష్ నాయుడు

92.84 పర్సంటైల్, గుండారెడ్డి ప్రియాంక 93.23 పర్సంటైల్, వడ్లమూడి నందిని చౌదరి 91.47 పర్సంటైల్, పిచ్చుల శ్రీనివాసులు రెడ్డి 90.83 పర్సంటైల్, ఆనెకళ్ళ శ్వేత 90.55 పర్సంటైల్ సాధించినట్లు శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఉత్తమ ర్యాంకులు, ఉత్తమ పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులను వైస్ చైర్మన్ నల్లూరి సీత రామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్ అభినందించారు.

కలెక్టర్‌ను కలిసిన ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన డాక్టర్. అరవింద్ కుమార్ చౌరాసియా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు, కొండపి, దర్శి, మార్కాపురం అసెంబ్లీ నియోజక వర్గాలకు ఆయన సాధారణ పరిశీలకులుగా వ్యవహరి ంచనున్నారు. ఈయన ఉత్తర ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన 2012 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఒంగోలులోని ఎన్ఎస్‌పి గెస్ట్ హౌస్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటానని అరవింద్ కుమార్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలు ఏమైనా ఉంటే తనను

కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎన్నికల పరిశీలకులు

సంప్రదించవచ్చని తెలిపారు. 92810 34505 మొబైల్ నంబరు ద్వారా కూడా సంప్రదించవచ్చునని తెలిపారు. అదేవిధంగా యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి అసెంబ్లీ నియోజక వర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన మయూర్ కె మెహతా కూడా కలెక్టర్‌ను కలిశారు. మెహతా 2014 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. సాధారణ పరిశీలకులు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్ కుమార్‌తో చర్చించారు.

బాపట్ల పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడిగా అయ్యప్ప

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గ పోలీసు ఎన్నికల పరిశీలకులుగా కెప్టెన్ ఎం.ఎ. అయ్యప్ప నియమితులయ్యారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ నిబంధనలకు అనుగుణంగా పోలీసు పరిశీల కులుగా నియమితులైన

అయ్యప్పతో ఎస్‌పి

అయ్యప్ప గురువారం బాపట్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి వకుల్ జిందాల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సార్వత్రిక ఎన్నికలలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాత ావరణంలో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ తీసు కుంటున్న ముందస్తు చర్యలు గురించి గురించి అయ్యప్పకు వివరించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల వద్ద కల్పిస్తున్న భద్రతా పరమైన ఏర్పాట్లపై, అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తీసుకుంటున్న చర్యల గురించి, బాపట్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరుపై చర్చించారు. అయ్యప్పనను కలిసిన వారిలో అడిషనల్ ఎస్‌పి టిపి.విఠలేశ్వర్ తదితరులు ఉన్నారు.